# ఎవరికీ అక్కర్లేని మనిషి

కుప్పిలి భాస్కరరావ్

[అతనిది ప్రారంభదశలో దీనావస్థ. విధి అతని జీవితంలో నవ్వడంవల్ల ధనం, భార్య, సంతానం కలిగాయి. తిరిగి విధి విలపించడంవల్ల అతడు దురదృష్టవంతుడయ్యాడు. అతని ప్రేమికు లంతా మరణించారు. ఆతరువాత అతనూ మరణించాడు. కాని ప్రపంచానికి యితన్ని గుర్తించే అవసరం యేముంది?]

●

తల్లి దండ్రులు అడుక్కొని పోషించేవారు అతణ్ణి. అయిదో యేటనే తల్లి తండ్రి ఇద్దరూ గతించారు. అప్పటినుంచి అతను ఏకాకి. ఆకలేస్తే అన్ని ఇళ్లు తిరిగి ఇంత అన్నం సంపాయించుకొని తినేవాడు. కాని ఎప్పుడూ కడుపు నిండుగా అన్నం దొరికేది కాదు అతనికి. అర్ధాకలితోనే మాడుతుండేవాడు. బట్టలు అంతకన్న లేవు. చినిగిపోయి, మాసిపోయిన దుస్తులతో వీధి వీధి తిరిగి అడుక్కొనే వాడు అతను. సరియైన తిండి , బట్టలేక దేహ పారిశుధ్యం కూడ గమనించేవాడు కాదు. అతనా విధంగా యుక్తవయస్సుకొచ్చాడు. యవ్వనం అతని శరీర అవయవాల్నుంచి తొంగి చూస్తోంది. అడుక్కున్నప్పుడల్లా ప్రతివారు "దుక్కలావున్నావు. కూలినాలి చేసుకోపోరా——" అంటూ హితోక్తులు చెప్తూవచ్చారు. ఆ విధంగానే అతను నిరక్షరాసుడైనా కూలికి ప్రవేశించి ఆ మిల్లులో పలుకుబడిగలవాడయ్యాడు. నాలుగు రాళ్లు సంపాదించుకున్నాడు.

అతని ఇంటిపొరుగున వున్న ఒక కన్య అతణ్ణి వలిచింది. అతను కూడా ఆమె ప్రేమకు దాసుడయ్యాడు. ఇరువురికి వివాహమైపోయింది.

కాలం ఒక్కసారి అటు నించి ఇటు తిరిగింది. అతని అదృష్ట దేవత మాయమయ్యింది. అతను ఎంతో కాలం ఆనందంగా హాయిగా జీవిత మధువును గ్రోల లేదు. అయితే విధి బలీయమైనది. అతని ఆనందలక్ష్మి, గృహలక్ష్మి వెళ్లి పోయింది. వెళ్లిపోతూ చిన్న పాపాయిని విడిచిపెట్టి మరి వెళ్లి పోయింది – ఈ లేతవయస్సులోనా తనకీ వియోగం? తన అదృష్టదేవత, ప్రేమమూర్తి మరి లేదు.

ఆ చిన్న పాపాయి కూడా ఆఖరుకు అతన్ని విడిచిపెట్టి వెళ్లిపోయింది. ఇల్లంతా కటిక చీకటి అయిపోయింది. హృదయం పగిలి పోయింది. శరీరం ముడతలయి కొప్పంతా ఒక్కసారి పండిపోయింది. వయోవృద్ధుడు కాకపోయినా అతను ముదుసలే అయిపోయాడు. దేహదార్ఢ్యం క్షీణించిపోయింది. కళ్ళుకనిపించవు. మనిషి పూర్వం కన్నా ఎంతో మారిపోయాడు. వేళకు భోజనం లేదు. గోలున ఏడుస్తాడు. కుమిలి కుమిలి దుఃఖిస్తాడు. మొత్తం మీద అతను ఆవూరు విడిచి పెట్టేశాడు.

మధ్యాహ్నం 12 గంటలైంది.

అతను ఆ నాటికి రెండురోజులై తిండి లేదు. ఎవ్వరూ పట్టెడన్నం పెట్టిన పాపాన పోలేదు. పైన సూర్యుని ఎండ వేడికి తల కాలుతోంది. క్రిందకాళ్ళు పొక్కి పోతున్నాయి. అందరు పొమ్మంటున్నారు.

తూలి పోతూ అతను రోడ్డు దాట బోయాడు- హఠాత్తుగా వచ్చి లారి అతని మీద నుంచిపోయింది. అంతే! ఈ ప్రపంచ నాటకంలో అతని అధ్యాయం పరిసమాప్త మయిపోయినది. అతని మరణానికి ఎవరూ కన్నీరు కార్చలేదు. ఎవరూ సానుభూతి చూపలేదు. అతని ఆత్మశాంతిని ప్రసాదించ వలసిందని సభలు చేయలేదు. అతని మరణాన్ని ప్రభుత్వం లెక్కించలేదు. కోర్టులలోని న్యాయం మిణుకుమిణుకు మని తొంగి చూస్తోంది. పత్రికలు అతనుమరణించాడని రెండు వాక్యాలు కూడ ప్రకటించ లేక పోయాయి. ఇంతకు అతను ఎవరికి అక్కర్లేని మనిషి!


## ప్రతియింటికీ ప్రతివారికీ అవసరమయ్యే ప్రక్రియలు!!!

### అయోడిసాల్

**IODISAL** (REGD)

రక్తశుద్ధికి ఉత్తమౌషధము.

దేహంలో ఉష్ణాధిక్యతవల్ల ఏర్పడే వెట్టకాక, గ్రంధి, కందశూల, మూలశంక, కీళ్ళనొప్పులు. గండవాతము, వాతము, వాయువు, మేహరోగములు, దుర్నీరు కారణంగా వచ్చే చీడ, పొడ తీట, దురద, గజ్జి — మొదలయిన వాటిని నివారించి రక్తాన్ని శుద్ధిపరచుటలో 'అయోడిసాల్' ప్రసిద్ధిగన్న వుత్తమోత్తమౌషధము, కాలప్రవర్తి చక్కగా వుంటుంది. రక్తాన్ని వృద్ధిపరచి దేహానికి వుత్సాహాన్ని కలిగిస్తుంది.

### సైబాల్

**CIBOL** (REGD)

[పైపూతకు మాత్రమే]

చర్మరోగాలు యెక్కువయైన యీ రోజులలో యిది మీ పరమమిత్రము !!!

పొడ, తామర, రొచ్చుపండ్లు, కక్కూస్ దురదలు, సెగగడ్డలు, ముఖముమీది మొటిమలు, తీట, గజ్జ, పైత్యపు దద్దుర్లు, కాలినబొబ్బలు మొదలైన అన్నితరహాల చర్మరోగముల మీదను 'సైబాల్' అద్భుతముగా పనిచేస్తుంది. దీనిలో పాషాణము యెంతమాత్రమూ చేర్చబడలేదు; కనుక నిర్భయంగా దీన్ని వాడవచ్చును. గుడ్డల్ని ఖరాబు చేయదు..

*Manufacturers* :

**The South Indian Manufacturing Co., Madura.**

*Agents* :

***RAJAN DRUG STORES, Nyneappan Naick Street, Madras 3.***

***SEETHARAMA GENERAL STORES, Bezwada.***

***GIRIJA MEDICAL STORES, Bangalore City.***

***M. C. A. HUDA & CO., 20, Dam Street, Colombo.***